జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శనివారం 5 జూలై 2025 | పేజీలు : 10



# సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి



రాష్ట్ర ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా,రెవిన్యూ అధికారులు తమ పనితీరును మరింతగా మెరుగుపరచుకోవాలని రెవిన్యూ అధికారులు తమ పనితీరు మరింత సమర్థవంతంగా నిర్వర్తించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా అర్హులైన నిజమైన లబ్దిదారులకు చేరేలా రెవెన్యూ అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

# మొహర్రం చరిత్ర!

మొహరం మాసం ఆరంభం రోజున ఇస్లాం నూతన సంవత్సరం ప్రారంభం అవుతుంది.ఇది అరబ్బీ క్యాలెండర్ యొక్క మొదటి నెల.ప్రాచీన కాలంలో అరబ్బులు (అరేబియాలోని యూదులు క్రైస్తవులతో సహా) ఈ క్యాలెండర్ ను వాడేవారు. ప్రాచీన కాలంలో ఆషూరా దినం అనగా మొహర్రం పదవ తేదీని అనేక సంప్రదాయాల గుర్తులకు అనుగుణంగా పర్వము గాను,పండుగ గానూ జరుపుకునే వారు. 14 శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం,మానవ హక్కుల కోసం జరిగిన చరిత్రాత్మక పోరాటమే మొహరం.





మమ్మల్ని ఆపే దమ్ముందా..?

పగలైన రాత్రైనా ఎనీ టైం మేము రెడీ..?

# ఇసుక మాఫియా సవాల్?

దేవరకద్ర మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరందుకుంది..మాఫియా పగలు రాత్రి తేడా లేకుండా యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా దందా కొనసాగిస్తున్నట్లు సమాచారం.ఓ పక్క ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా కట్టడి చేసేందుకు,కఠిన నిబంధనలకు సిద్ధమైనా, మరో పక్క అక్రమార్కులకు లో లోపల అండదండగా ఉన్నట్లు ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రతి రోజు దేవరకద్ర మండలం పెద్ద రాజమూర్ వాగునుంచి భారత్ బెంజ్ లతో ఇసుక తరలించడం అధికార,ప్రతిపక్ష నాయకుల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ అక్రమ ఇసుక రవాణా దందా కోట్లలో సాగుతున్నట్లు ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం పట్ల స్థానికులు మండి పడుతున్నారు.కంచే చేను మేస్తే ఎవరికి చెప్పుకోవాలన్న చందంగా మారింది అక్కడి పరిస్థితి. గత ప్రభుత్వంలో అక్రమ ఇసుక రవాణాపై దుమ్మెత్తిపోసిన నాయకులు ఇప్పుడు నోరుమెదపడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

**-జిల్లా కలెక్టర్ బి.సంతోష్**

**నాగర్ కర్నూల్ : జులై 04** ప్రజా జ్యోతి రాష్ట్ర ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా,రెవిన్యూ అధికారులు తమ పనితీరును మరింతగా మెరుగుపరచుకోవాలని రెవిన్యూ అధికారులు తమ పనితీరు మరింత సమర్ధవంతంగా నిర్వర్తించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా అర్హులైన నిజమైన లబ్ధిదారులకు చేరేలా రెవెన్యూ అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ తో కలిసి ఆర్డీవోలు,తహసిల్దార్లలతో రెవిన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి కార్యాలయం, సిసీఎల్ఏ, మరియు ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారం, హైకోర్టు, ఆర్టిఐ, జాతీయ మానవ హక్కులు, లోకాయుక్త కమిషన్ కేసులు, అభివఅద్ధి కార్యక్రమాలలో భూసేకరణ, భూ భారతి చట్టం అమలు, నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి,ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధి పనులు తదితర అంశాలలో జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సేవలలో వేగం,నాణ్యత, పారదర్శకత ముఖ్యమని మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలుమేరకు పని చేయాలని మంచి పేరు సంపాదించుకోవాలని, వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని ఉద్బోధించారు.ఏలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా



వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టి పరిష్కరించడమే మన ధ్యేయం కావాలని ఆ దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అన్నిటిని నోటీసులు అందజేసి, అర్హత గల వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తాహసిల్దార్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా అందిన దరఖాస్తులలో మొత్తం వచ్చిన దరఖాస్తులు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, ప్రగతిలో ఉన్నవి, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఆన్లైన్ పరిధిలోఉన్న దరఖాస్తులపై సమీక్షించారు. అంతకుముందు ప్రతి శుక్రవారం నిర్వహించే సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పై అధికారులతో సమీక్షించి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పనుల వివరాలను పురోగతివారిగా సమీక్షించి, భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ రెవిన్యూ, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూఅధికారులు,నీటిపారుదల అధికారులు పాల్గొన్నారు.

## ఖర్గే రాష్ట్ర పర్యటన ఉద్దేశ్యం "రాజకీయ కంటితుడుపు కోసమే

**పార్టీ విఫలమైన వాగ్దానాలను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నం**

**బీజేపీ ముఖ్య ప్రతినిధి, తెలంగాణ మీడియా ఇన్‌చార్జ్ ఎన్ వీ సుభాష్**

**హైదరాబాద్ :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాష్ట్ర పర్యటన ఉద్దేశ్యం "రాజకీయ కంటితుడుపు" మరియు "పార్టీ విఫలమైన వాగ్దానాలను కప్పిపుచ్చడానికి చేసిన తీరని ప్రయత్నం" అని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ యూనిట్ అభివర్ణించింది. ఖర్గే రాష్ట్ర పర్యటన వల్ల గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన "ఆరు హామీల" అమలు కోసం వారు ఇంకా ఎదురుచూస్తున్న తెలంగాణ ప్రజలకు ఖర్గే పర్యటన ఎటువంటి ప్రబావాన్ని కలిగించలేదని బీజేపీ రాష్ట్ర ప్రధాన ప్రతినిధి మరియు మీడియా ఇన్‌చార్జ్ ఎన్ వీ సుభాష్ అన్నారు."కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలకు పైగా అయ్యింది, అయినప్పటికీ దాని ప్రధాన వాగ్దానాలలో ఒక్కటి కూడా నెరవేరలేదు. సోనియా మరియు రాహుల్ గాంధీ వంశపారంపర్యులు ప్రజలను తప్పుదారి పట్టించారు, ఇప్పుడు వారికి మరింత చెత్త వాక్చాతుర్యం అందిస్తున్నారు" అని సుభాష్ అన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఖర్గే విశ్వసనీయతను ఆయన మరింతగా ఎగతాళి చేశారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య జరుగుతున్న నాయకత్వ పోరులో జోక్యం చేసుకునే అధికారం తనకు లేదని కాంగ్రెస్ చీఫ్ స్వయంగా అంగీకరించడాన్ని ఆయన ఎత్తి చూపారు. "ఖర్గే తన సొంత రాష్ట్రంలోని సమస్యలపై మాట్లాడలేనని చెప్పినప్పుడు, తెలంగాణ సమస్యలను పరిష్కరించడానికి ఆయనకు ఏ అధికారం ఉంది? ఇది ఆయన నిజమైన నియంత్రణ లేని వ్యక్తి అని నిర్ధారిస్తుంది" అని ఆయన అన్నారు.స్థానిక స్థాయిలో ఫలితాలను ఇవ్వకుండా ఇలాంటి సందర్శనలు చేయడం ద్వారా కాంగ్రెస్ "జుమ్లాలు మరియు టోకెనిజం"లకు పాల్పడుతోందని సుభాష్ ఆరోపించారు. "ఈ సందర్శన స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ప్రజా సంబంధాల స్టంట్ తప్ప మరొకటి కాదు. ప్రజలు నాటకీయతను అర్థం చేసుకోవాలి మరియు నెరవేర్చని వాగ్దానాల గురించి ఖర్గేను ప్రశ్నించాలని సుభాష్ రాష్ట్ర ప్రజలకు పిలుపు నిచ్చారు.రాష్ట్రాల అంతటా కాంగ్రెస్ ప్రభుత్వాల పట్ల పెరుగుతున్న ప్రజా నిరాశను ఎత్తిచూపుతూ, హిమాచల్ ప్రదేశ్ మరియు కర్ణాటకలో కూడా దుష్పరిపాలన పార్టీ ముఖ్య లక్షణంగా మారిందని సుభాష్ అన్నారు. "కాంగ్రెస్ ఎంతకాలం తన కాళ్ళను లాగగలదని అనుకుంటుంది? ప్రాథమిక హామీలు నెరవేర్చబడటానికి ప్రజలు ఐదు సంవత్సరాలు వేచి ఉండాలని వారు ఆశిస్తున్నారా? తెలంగాణ ఓటర్లు కోపంగా ఉన్నారు మరియు రాబోయే స్థానిక పౌర ఎన్నికలలో వారు బ్యాలెట్ ద్వారా మాట్లాడతారు" అని ఆయన హెచ్చరించారు.ఖర్గే పర్యటన సందర్భంగా తెలంగాణ ప్రజలు తమ అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తం చేయాలని మరియు కాంగ్రెస్ నాయకత్వాన్ని జవాబుదారీగా ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

**నూతన బాధ్యతలు చేపట్టిన కోరుట్ల ఎస్సై-1 చిరంజీవి**


**కోరుట్ల :** శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రశాంతమైన కోరుట్ల గా తీర్చిదిద్దుతానని నూతన బాధ్యతలు చేపట్టిన కోరుట్ల ఎస్సై-1 చిరంజీవి పేర్కొన్నారు.కోరుట్ల ఎస్సై గా బాధ్యత నిర్వహించిన శ్రీకాంత్ ఇటీవల ఇతర పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా, ఆయన స్థానంలో చిరంజీవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించబోమన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు ఆశ్రయించిన ప్రతి వ్యక్తికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని,ప్రజలకు ఎటువంటి ఫిర్యాదు చేయడానికైనా నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. విధి నిర్వహణలో తనదైన శైలిలో విధులు నిర్వహిస్తామన్నారు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరూ విధి నిర్వహణలో తమకు సహకరించాలని ఎస్సై కోరారు.శాంతి భద్రతల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన శాంతి భద్రతలకు భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గంజాయి నియంత్రించడంలో అందరి సహకారం కావాలన్నారు. ఎవరు ఏ సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని ప్రజలు దానికి సహకరించాలన్నారు. సమిష్టిగా విధులు నిర్వర్తించి ప్రజలకు మంచి సేవలు అందిద్దామని ఎస్సై చిరంజీవి సిబ్బందికి సూచించారు.

## ఇత్సాహంగా ముగిసిన పోలీస్ డ్యూటీ మీట్




**నాగర్ కర్నూల్ : జులై 04 నాగర్ కర్నూల్** జోగులాంబ జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ 2025 కార్యక్రమం ముగింపు కార్యక్రమం శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉత్సాహంగా సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జోగులాంబ జోన్ -7డి ఐ జి ఎల్.ఎస్.చౌహన్,ఉమ్మడి జిల్లా ఎస్పీలు,సిబ్బంది పాల్గన్నారు.ఈ మీట్‌లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా వివిధ విభాగాలకు చెందిన పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ తమ ప్రత్యేక పోలీసు విధుల నైపుణ్యాలను ప్రదర్శించారు.ఈ మీట్‌లో వివిధ కేటగిరీలలో పోటీలు నిర్వహించారు. 1.సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ లో ఫారెన్సిక్ సైన్స్,క్రైమ్ ఇన్వెస్టిగేషన్,క్రిమినల్ లా,వ్రాత పరీక్ష, ఓరల్ టెస్ట్,లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్,ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ 2.యాంటి సబాటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్,రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, 3.కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ,4.డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్ లో ట్రాకింగ్,ఎక్స్ప్లోజివ్ నార్కోటిక్స్, సెర్చ్ మరియు పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుంది.ఈ సంధ్భంగా డీఐజీ గారు మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్ ఉద్దేశం పోలీసు అధికారుల మరియు సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచి వాటి వినియోగాన్ని ప్రోత్సహించడం క్రైమ్ ఇన్వెస్టిగేషన్ మరియు సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్ ఉపయోగపడుతుందని, ఒక క్రిమినల్ ను చట్టం నుండి తప్పించుకోకుండా ఉపయోగపడుతుందని అన్నారు.ఈ మీట్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ప్రతిభావంతులకు ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తూ వారికి స్ఫూర్తిని నింపి శుభాకాంక్షలు తెలియజేశారు.గెలుపొందిన వారిని స్టేట్ జరుగుతుంది అని అన్నారు. ఇక్కడ ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి మెడల్స్, ట్రోఫీలు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు.డ్యూటీ మీట్లో నాగర్ కర్నూల్ జిల్లా అత్యంత ఉత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్షిప్ దక్కించుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, మహబూబ్నగర్ ఎస్పీ.డి జానకి, ఐపీఎస్ గారు, నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు, వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ ఐపీఎస్ గారు, అదనపు ఎస్పీ సిహెచ్ రామేశ్వరరావు,ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, అదనపు ఎస్పీ నాగర్ కర్నూల్ రామేశ్వర్,ఏఆర్ అదనపు ఎస్పీ నారాయణపేట రియాజ్ ఉల్ హక్,డిఎస్పిలు,నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్,నాగర్ కర్నూల్ డి సి ఆర్ బి డి ఎస్ పి సత్యనారాయణ,అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్,నాగర్ కర్నూల్ ఎస్ బి సి ఐ కనకయ్య, నాగర్ కర్నూల్ డి సి ఆర్ బి సి ఐ ఉపేందర్, వివిధ జిల్లాలకు చెందిన 200 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొహర్రం చరిత్ర!



**నాగర్ కర్నూల్ : జులై 04** ప్రజా జ్యోతి మొహరం మాసం ఆరంభం రోజున ఇస్లాం నూతన సంవత్సరం ప్రారంభం అవుతుంది. ఇది అరబ్బీ క్యాలెండర్ యొక్క మొదటి నెల. ప్రాచీన కాలంలో అరబ్బులు (అరేబియాలోని యూదులు క్రైస్తవులతో సహా) ఈ క్యాలెండర్ ను వాడేవారు. ప్రాచీన కాలంలో ఆషూరా దినం అనగా మొహర్రం పదవ తేదీని అనేక సంప్రదాయాల గుర్తులకు అనుగుణంగా పర్వము గాను, పండుగ గానూ జరుపుకునే వారు. 14 శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం, మానవ హక్కుల కోసం జరిగిన చరిత్రాత్మక పోరాటమే మొహరం. ఈ పేరు వినగానే పీర్లు, నిప్పుల గుండాలు, గుండెలు బాదుకుంటూ మాథం చదవటాలు గుర్తుకొస్తాయి. మొహర్రం జరిగే పది రోజులు విషాద దినాలే కానీ ఎంత మాత్రం పర్వదినాలు కావు. సా.శ. 632 లో మహమ్మద్ ప్రవక్త పరమపదించారు. ప్రజాస్వామ్య రీతిలో ప్రజలు తమ ప్రతినిధుల్ని, ఖలీఫాలను ఎన్నుకోవాలి. హజరత్ అబూబకర్ సిద్ధిక్, హజరత్ ఉమర్, హజరత్ ఉస్మాన్, హజరత్ అలీలు ఈ విధంగా ఎన్నికైన ఖలీఫా లే. ఇమామ్ హసన్, ఇమామ్ హుస్సేన్ ఇరువురు ప్రవక్త మహమ్మద్ (స)మనవలు, హజరత్అలీ తనయులు. హజరత్ అలీ తరువాత ప్రజలు ఇమామ్ హసన్ ను ప్రతినిధిగా ఎన్నుకున్నారు. నాటి సిరియా ప్రాంత గవర్నర్ గా "మావియా" ఉండే వాడు. అతనిలో అధికార దాహం పెరగడంతో కత్తితో రాజ్యాన్ని హస్తగతం చేసుకోవాలనే ఉద్దేశంతో కుట్రపన్ని యుద్ధం ప్రకటించి ఇమామ్ హసన్ను గద్దెనుంచి దించాలనుకున్నాడు. యుద్ధం జరిగితే అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతారనే ఉద్దేశ్యంతో, బాధతప్త తనను కట్టబెట్టిన పదవిని త్యాదించడంతో మావియా పన్నిన కుట్ర ఫలించింది. అయితే కొద్ది వ్యవధిలోనే హసన్ విషప్రయోగంతో హతుడయ్యాడు. అనంతరం మావియా నిరంకుశంగా తన కుమారుడు యజీద్ ను రాజ్యాధికారిగా నియమించాడు. ఇస్లామీయ ధర్మశాస్త్రాన్నసరించి సంప్రదింపులే సమస్యల విమోచనకు మార్గాలని చర్చల కోసం ఇమామ్ హుస్సేన్ రాజధాని కుఫాకు బయలుదేరుతాడు. యజీదుకు విషయం తెలియడంతో పాషాణ హృదయుడైన అతడు ఇమామ్ హుస్సేన్ ను మార్గమధ్యలో అడ్డుకొని లొంగదీసుకోవడానికి సైన్యాన్ని పంపుతాడు, ఇమామ్ కుటుంబాన్ని కర్బలా అనేచోట అడ్డగించి యజీద్ ను రాజుగా అంగీకరించమని లేదా యుద్ధానికి సిద్ధపడమని చెబుతాడు. మిత్రులు, కుటుంబ సభ్యులు, స్త్రీలు, పిల్లలు కలిసి 72 మంది ఇమామ్ హుస్సేన్ వెంట ఉన్నారు. పది రోజులు యుద్ధం జరగగా ఇమామ్ హుస్సేన్ పరివారమంతా వీరోచితంగా పోరాడి పశువులు బాసింది. పదో రోజు హుస్సేన్ ఒక్కరే మిగిలారు. శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ కోసం శత్రువులను అడిగి అనుమతి పొంది ప్రార్థనలో నిమగ్నమై ఉండగా శత్రువులు ఇమామ్ హుస్సేన్ ను వెన్నుపోటు పొడిచి సంహరించారు. –తెలుగు రాష్ట్రల్లో మొహర్రం పండుగ :– తెలుగు రాష్ట్రల్లో మరీ ముఖ్యంగా నిజాం పాలిత ప్రాంతాల్లో మొహరం పండుగను ముస్లింలే కాక అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవడం వందలాది ఏళ్లుగా కొనసాగుతోంది. 1830 జూన్ 30 నిజామ్ పాలిత ప్రాంతాల్లో ప్రారంభమైన ఈ "మొహర్రం" పండుగను యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరస్వామయ్యా తాను రచించిన కాశి యాత్ర చరిత్రలో హైదరాబాద్ ప్రాంతంలో జరిగిన మొహరం పండుగ వైభవాన్ని (హైదరాబాద్)కు కంచికి గరుడసేవ ముఖ్యమైనట్టుగా మొహరం పండుగ ప్రబలమైన ఉత్సవంగా అభివర్ణించాడు

## విద్యుత్ అంతరాయాల పట్ల అప్రమత్తంగా లేకపోతే చర్యలే

### జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఇ సుదర్శనం

**మెట్ పల్లి :** ప్రస్తుత వర్షా కాలంలో బ్రేక్ డౌన్, విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సకాలంలో స్పందించి పునరుద్ధరించక పోతే కఠినమైన చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ ఇ సుదర్శనం అన్నారు. మెట్ పల్లి లో నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నిరంతరాయ విద్యుత్ సరఫరా, కొత్త కనెక్షన్లు పౌర సేవా పత్రం అనుసరించి వేగంగా విడుదల చేయడం అంశాలని, తదనుగుణంగా పురాతన విద్యుత్ లైన్లు, సబ్ స్టేషన్ లలో లోపాలు సరిదిద్ది, నెట్వర్క్ ను ఆధునీకరించా లని, శాశ్వత ప్రాతిపదికన విద్యుత్ వ్యవస్థ ను బలోపేతం చేయాలని, నాణ్యమైన విద్యుత్ వినియోగదారులకు అందించడానికి కృషి చేయాలని సూచించారు. కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల ను మార్చే ప్రక్రియలో సిబ్బంది విధిగా ఉండాలని, రైతులను అట్టి పనులకు పురమాయించి ప్రమాదాలు కోరి తెచ్చుకోవద్దని అన్నారు. గత నెలరోజుల్లో మెట్ పల్లి డివిజన్ లో సంభవించిన విద్యుత్ ప్రమాదాలు పునరావృతం కాకూడదని, అందుకు సిబ్బంది అన్ని ముందస్తు రక్షణ చర్యలు గైకొనాలని ఆదేశించారు.

## ఇసుక మాఫియా సవాల్..?

మమ్మల్ని ఆపే దమ్ముందా..?

పగలైన రాత్రైనా ఎనీ టైం మేము రెడీ..?



**దేవరకద్ర జులై 4 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరందుకుంది..మాఫియా పగలు రాత్రి తేడా లేకుండా యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా దందా కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఓ పక్క ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా కట్టడి చేసేందుకు, కఠిన నిబంధనలకు సిద్ధమైనా, మరో పక్క అక్రమార్కులకు లో లోపల అండదండగా ఉన్నట్లు ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి రోజు దేవరకద్ర మండలం పెద్ద రాజమూర్ వాగునుంచి భారత్ బెంజ్ లతో ఇసుక తరలించడం అధికార, ప్రతిపక్ష నాయకుల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ అక్రమ ఇసుక రవాణా దందా కోట్లలో సాగుతున్నట్లు ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం పట్ల స్థానికులు మండి పడుతున్నారు. కంచే చేను మేస్తే ఎవరికి చెప్పుకోవాలన్న చందంగా మారింది అక్కడి పరిస్థితి. గత ప్రభుత్వంలో అక్రమ ఇసుక రవాణాపై దుమ్మెత్తిపోసిన నాయకులు ఇప్పుడు నోరుమెదపడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

## కలెక్టర్ కార్యాలయం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కె.రోశయ్య జయంతి, దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



**మహబూబ్ నగర్ జూలై 4 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతితో పాటు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను జరిపారు. రోశయ్య, దొడ్డి కొమురయ్య చిత్రపటాలకు స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శంకరా చారి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జి.శ్రీనివాస్, జిల్లా గృహ నిర్మాణ శాఖ పి.డి.వైద్యం భాస్కర్, కలెక్టరేట్ ఏ. ఓ సువర్ణ రాజ్ ఇతర అధికారులు, వివిధ సంఘాల నాయకులు కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకులాల హాస్టల్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులకు ప్రభుత్వం కృషి చేస్తోంది**

**జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 04:** అలంపూర్ నియోజకవర్గంలో ఆయా మండలాల్లో ముందుగా ఎర్రవల్లి మండలం బీచుపల్లి గ్రామంలోని తెలంగాణ గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా శుక్రవారం సందర్శించారు,కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు,హాస్టల్ గదులు, మరుగు దొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. మరుగుదొడ్లలో నీటి సరఫరా లేకపోవడం గమనించిన కలెక్టర్ వెంటనే మిషన్ భగీరథ అధికారులకు ఆదేశాలు జారీ చేసి,తక్షణంగా నీటి సరఫరా కల్పించాలని స్పష్టం చేశారు.హాస్టల్ గదులలో ఒక్క గదిలో ఎంతమంది విద్యార్థులు సౌకర్యవంతంగా ఉండగలరో,అందుకు అవసరమైన బెడ్స్ సంఖ్యను విద్యార్థుల వారీగా ప్రణాళిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు.పదవ తరగతి విద్యార్థుల తరగతిలోకి వెళ్లి వారి అధ్యయన విధానాన్ని పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న మౌలిక సదుపాయాలు,వసతులు సంతృప్తికరంగా ఉన్నాయా అనే విషయాన్ని తెలుసుకున్నారు. విద్యార్థులకు పదో తరగతిలో ఉన్నత ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కళాశాల, ఐజా ను సందర్శించారు.ఇంటర్మీడియట్ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియను సమీక్షించారు.ఖాళీలు ఉన్న విషయాన్ని గుర్తించిన కలెక్టర్,ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి,మూడవ కౌన్సిలింగ్ అనంతరం ఖాళీలన్నింటినీ భర్తీ చేయనున్నట్లు తెలిపారు. రెసిడెన్షియల్ బ్లాక్స్, బాత్రూంలు,టాయిలెట్లు, ఇతర మౌలిక సదుపాయాలపై తనిఖీ చేశారు.విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఫోన్ సదుపాయం ఎలా వినియోగవుతున్నదీ స్వయంగా తనిఖీ చేశారు.ఈ ఫోన్ సదుపాయం ద్వారా విద్యార్థులు తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడే అవకాశం పొందుతుండటం విద్యార్థుల భావోద్వేగ స్థిరత్వానికి ఎంతో తోడ్పడుతోందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని,మంచి ర్యాంకులు సాధించేందుకు పూర్తి మద్దతు అందించబడుతుందని తెలిపారు.గద్వాల్ నియోజకవర్గంలో వీరాపురం గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు.భోజనం మెనూ ప్రకారం అందుతున్నదా అని తనిఖీ చేసి,భోజనం నాణ్యతపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు భోజనం రుచిగా, బాగా ఉందని తెలియజేశారు.అదేవిధంగా,అడ్మిషన్లకు సంబంధించిన వివరాలను సేకరించారు.తరగతి గదులు, బాత్రూం,తదితర వసతుల క్షేత్రస్థాయి పరిస్థితులను పూర్తిగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని,అవసరమైన అన్ని మౌలిక వసతులను సమకూర్చేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. చదువునకు అనుకూలమైన వాతావరణం కల్పించడమే కాకుండా,హాస్టల్ వసతులు,శుద్ధమైన తాగునీరు,శుభ్రమైన టాయిలెట్లు, పౌష్టికాహారం, మెరుగైన బోధన పద్ధతులు, విద్యార్థులకు మానసిక ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాల్లో కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి, క్రమశిక్షణతో, అంకితభావంతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, రామాంజనేయులు, రాజు,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలి




**మహబూబ్ నగర్ జూలై 4 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని బహుజన మహనీయుల శోభయాత్ర ఉమ్మడి జిల్లా కన్వీనర్ పాతూరి రమేష్ అన్నారు. జిల్లా కేంద్రంలో 12వరోజు నిర్వహిస్తున్న జర్నలిస్టుల రిలే దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలలో కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు న్యాయం చేయాలన్నారు. హెల్త్ కార్డులు, పెన్షన్స్ సౌకర్యం, రైల్వే రాయితీ, ఇందిరమ్మ ఇల్లు, సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తామన్నారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. మహబూబ్ ఎమ్మెల్యే, జిల్లా నుంచి ముఖ్య మంత్రి అయిన రేవంత్ రెడ్డి స్పందించి జర్నలిస్ట్ ల న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి శిరసనోల నరసింహ, వాకిటి అశోక్, విజయ్ కుమార్, శ్యాముల్ సుందర్ చారి, అనిల్ కుమార్, గోపాల్, బాల్ రాజ్, కాడం రాఘవేందర్, కృష్ణ, ఆనంద్, ఆఫ్రొజ్, మోయిజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని అభినందించిన విశ్రాంత మండల విద్యాధికారి మేరమ్మ



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 04:** అలంపూర్ నియోజకవర్గ ఐజ మండల కేంద్రంలో సూపర్ టీవీ రిపోర్టర్ శేఖర్ బాబు కూతురు హంసలేఖ మానపాడు గురుకుల పాఠశాలలో 10 వ తరగతి నందు 510 మార్కులు సాదించినందుకు గాను విశ్రాంత మండల విద్యాధికారి ఎన్ ఐ మేరమ్మ ప్రోత్సాహక కానుకగా 1016/ఇస్తూ శుభాకాంక్షలు తెలిపి, విద్యార్థితో మాట్లాడుతూ నీవు భవిష్యత్ లో మంచి స్థాయిలో ఉండాలంటే ఉన్నత విద్య నభ్యసించాలి తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని చెప్పడం జరిగింది.ఈకార్యక్రమంలో నాగర్ కర్నూల్ టీడీపీ ఇంచార్జ్ సుధాకర్ గౌడ్, దండోరా సీనియర్ నాయకుడు ఆంజనేయులు, నాగరాజు, భీమన్న, దావీదు, తల్లిదండ్రులు, అమ్మాయి సోదరులు ప్రశాంత్ ఎస్ ఏ, రమేష్ మొదలగువారు పాల్గొన్నారు.

# హైదరాబాదుకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజా జ్యోతి నర్వ జూలై 4** ఏఐసి అధ్యక్షుడు మల్లికార్జున కర్గే బహిరంగ సభకు హైదరాబాదుకు శుక్రవారం నర్వ మండలం నుండి నుండి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బిసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో గ్రామ పార్టీల అధ్యక్షులు ముఖ్య నాయకులు భారీ ఎత్తున ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. నాయకులు పాల్గొని సభను విజయవంతం చేసేందుకు కృషి చేశారు. తరలిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసరెడ్డి, డి కృష్ణారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శరణప్ప వివేకవర్ధన్ రెడ్డి, బోలుబండ వెంకటేష్, అశోక్ గౌడ్, సంజీవరెడ్డి, సంజీవరెడ్డి, ఎల్ మహేష్, వెంకటయ్య, ఏర్పుల ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-డి.ఈ.ఓ రమేష్ కుమార్**



**నాగర్ కర్నూల్ : జులై 04** ప్రజా జ్యోతి ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు గురుకులాల్లో అందించే వసతులు, ఉపాధ్యాయుల హాజరు,భోజన సౌకర్యం తదితర అంశాలను పరిశీలించి, విద్యార్థుల సమస్యలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులతోనే ఆరాతీశారు. తరగతిగదిలో విద్యార్థుల సామర్థ్యాలను విద్యార్థులకు ఆంగ్ల,గణిత సబ్జెక్ట్ లో పలు సూచనలు అందజేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థుల ఉన్నత స్థితిలోకి రావాలని కోరారు.

# గురుకులాల హాస్టల్ లను తనిఖీ చేసిన జిల్లా





కలెక్టర్ విజయేంద్ర బోయి

ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులకు ప్రభుత్వం కృషి చేస్తోంది..

జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి..

**దేవరకద్ర జులై 4 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల పరిధిలోని, మైనార్టీ గురుకుల పాఠశాల అలాగే చౌదర్పల్లి వద్ద ఉన్న గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు,హాస్టల్ గదులు, మరుగు దొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. మరుగుదొడ్లలో నీటి సరఫరా లేకపోవడం గమనించిన కలెక్టర్ వెంటనే మిషన్ భగీరథ అధికారులకు ఆదేశాలు జారీ చేసి,తక్షణంగా నీటి సరఫరా కల్పించాలని ఆమె స్పష్టం చేశారు.హాస్టల్ గదులలో ఒక్క గదిలో ఎంతమంది విద్యార్థులు సౌకర్యవంతంగా ఉండగలరో,అందుకు అవసరమైన బెడ్స్ సంఖ్యను విద్యార్థుల వారీగా ప్రణాళిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు.పదవ తరగతి విద్యార్థుల తరగతిలోకి వెళ్లి వారి అధ్యయన విధానాన్ని పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న మౌలిక సదుపాయాలు,వసతులు సంతృప్తికరంగా ఉన్నాయా అనే విషయాన్ని తెలుసుకున్నారు. విద్యార్థులకు పదో తరగతిలో ఉన్నత ఫలితాలు సాధించాలని కలెక్టర్ కోరారు. విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఫోన్ సదుపాయం ఎలా వినియోగవుతున్నదీ స్వయంగా తనిఖీ చేశారు.ఈ ఫోన్ సదుపాయం ద్వారా విద్యార్థులు తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడే అవకాశం పొందుతుండటం విద్యార్థుల భావోద్వేగ స్థిరత్వానికి ఎంతో తోడ్పడుతోందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని,మంచి ర్యాంకులు సాధించేందుకు పూర్తి మద్దతు అందించబడుతుందని ఆమె తెలిపారు.మధ్యాహ్న భోజన పథకం అమలును ఆమె పరిశీలించారు.భోజనం మెనూ ప్రకారం అందుతున్నదా అని తనిఖీ చేసి,భోజనం నాణ్యతపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి ఆమె తెలుసుకున్నారు. విద్యార్థులు భోజనం రుచిగా,బాగా ఉందని తెలియజేశారు.అదేవిధంగా,అడ్మిషన్లకు సంబంధించిన వివరాలను సేకరించారు.తరగతి గదులు,బాత్రూం,తదితర వసతుల క్షేత్రస్థాయి పరిస్థితులను పూర్తిగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని,అవసరమైన అన్ని మౌలిక వసతులను సమకూర్చేందుకు నిరంతరం కృషి చేయాలని ఆమె చెప్పారు. చదువుకు అనుకూలమైన వాతావరణం కల్పించడమే కాకుండా,హాస్టల్ వసతులు,శుద్ధమైన తాగునీరు,శుభ్రమైన టాయిలెట్లు, పౌష్టికాహారం,మెరుగైన బోధన పద్ధతులు,విద్యార్థులకు మానసిక ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాల్లో కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆమె తెలిపారు.విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి,క్రమశిక్షణతో, అంకితభావంతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంబడి తాహ సిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్ల పై సన్నాహక సమావేశం

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై04:**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్ల పై శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచి ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో శైలేష్ కుమార్ జిల్లాలో మొత్తం 13 జెడ్పీటీసీ లు, 136 ఎంపీటీసీ స్థానాల ఎన్నికల నిర్వహణ కు దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సిబ్బంది, సమస్యాత్మక కేంద్రాలు గుర్తించడం జరిగిందని తెలిపారు. గతంలో 140 ఎంపీటీసీ స్థానాలు ఉండగా మద్దూరు మున్సిపాలిటీ కావడంతో ఆ స్థానాలు 136 కు తగ్గాయని చెప్పారు. అలాగే గత సర్పంచి ఎన్నికలలో జిల్లాలో మొత్తం 280 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రస్తుతం మద్దూరు మున్సిపాలిటీ గా ఏర్పడంతో వాటి సంఖ్య 272 కు తగ్గిందని డీపీవో సుధాకర్ రెడ్డి తెలిపారు. సమావేశంలో ఎన్నికల ట్రైనర్ పవర్ పాయింట్ ప్రజెంటెన్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలు, నామినేషన్ల ప్రక్రియ, పరిశీలన, ఉపసంహరణ తదితర అంశాల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ.. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా.. ఎన్నికల నిర్వహణ కు అన్ని ఏర్పాట్లను ఇప్పటి నుంచే సిద్ధం చేసుకుని ఉండాలని సూచించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని శ్రీ దత్త బృందావన్ కళాశాల లో ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్, డీఆర్డీఓ మొగులప్ప, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళపై కేసు నమోదు

**జులై 4 నర్వ ( ప్రజా జ్యోతి )** నారాయణపేటజిల్లా నర్వ మండల పరిధిలోని పాతర్చెడు గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేయగా దొరికిన సదరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రమేష్ తెలిపారు, వివరాలు ఇలా ఉన్నాయి శుక్రవారం తమకు నమ్మదగిన సమాచారం మేరకు దాడులు చేయగా మధ్యాహ్నం సమయంలో పాతర్ చెడు గ్రామ శివారులో గల ముష్టి శేఖర్ వ్యవసాయ పొలంలో చెట్టు కింద జంగంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దుప్పల్లి సాయి, మెట్ల గోపాల్, మెట్ల బాబు, మెట్ల భగవంతు మరియు జట్రం నందు డబ్బులు బెట్టింగ్ పెట్టి పేకాట ఆడుతుండగా నర్వ పోలీస్ వాళ్ళు రైడ్ చేసి బెట్టింగ్ పెట్టి ఆడుతున్న నగదును స్వాధీన పరుచుకొని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నా మనీ ఎస్సై తెలిపారు

## ముగిసిన సుందరాకాండ పారాయణం..

**ఆకట్టుకున్న గాన లహరి పాటలు..**



**దేవరకద్ర జులై 4 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో గత వారం రోజులుగా నిర్వహించిన సుందరకాండ పారాయణం శుక్రవారం తో ముగిసినది. అలాగే దీక్షితుల సుబ్రహ్మణ్యం చే నిర్వహించిన సుందరకాండ పారాయణము చాలా అద్భుతంగా ఉన్నదని ప్రజలు అన్నారు. గాన లహరి పాటలు కూడా ఎంతో అద్భుతంగా ఉన్నాయని ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, చిన్నారెడ్డి, ఆంజనేయులు, భాస్కర్, హరికాంత్, ఆనందు, రామకృష్ణారెడ్డి, చే న్నప్ప, నిరంజన్ గురువయ్య కృష్ణయ్య, ఆలయ అర్చకులు సంజీవ చారి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన

**జిల్లా ఎస్పీ డి. జానకి**



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 4:** జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నాడు మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆయన చేసిన ప్రజాసేవను స్మరించుకున్నారు. రోశయ్య పరిపాలనలో నిష్ఠ నియమం సేవా తత్వంతో ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. ఆయన నిష్కళంక రాజకీయ జీవితాన్ని ప్రతి అధికారినీ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత రాజకీయం పట్ల నైతిక విలువలు ఎంతో మందికి మార్గదర్శకంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్ ఏవో రుక్మిణి భాయి ఆర్ ఐ లు కృష్ణయ్య రవి నగేష్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కలశాలలను సందర్శించిన కలెక్టర్





– మౌలిక సదుపాయాలు పరిశీలన

**మహబూబ్ నగర్ జూలై 4 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లాలో ఉన్న పలు సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలను, కళాశాలలను సందర్శించి రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమ, బాలుర, బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను ఆమె ప్రత్యక్షంగా సందర్శించి ఆయా పాఠశాలలు, కళాశాలలో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అంతేకాకుండా కావలసిన మౌలిక సదుపాయాల వివరాలను సేకరించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ముందుగా జిల్లా కేంద్రం లో రాజేంద్ర నగర్ లోని తెలంగాణ మైనార్టీ బాలికల జూనియర్ కళాశాల1, సరోజినీ రాములమ్మ కాలేజి ఆఫ్ ఫార్మసీ కాంపౌండ్, శేషాద్రి నగర్ లో ఉన్న తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాల 1, తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల 3, న్యూ టౌన్ లోని తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల 2, హీరా మోడల్ స్కూల్ క్రిస్టియన్ పల్లి భవనం లో ఉన్న తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల జూనియర్ కళాశాల 3,దేవరకద్ర మండలం చౌదర్ పల్లి లోని ఎస్వీ ఐ టీ ఎస్ ఇంజినీరింగ్ కళాశాల భవనం లో ఉన్న తెలంగాణ మైనార్టీ బాలుర జూనియర్ కళాశాల 2,తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల జూనియర్ కళాశాల(జడ్చర్ల) 1, దేవరకద్ర లోని ఎస్.బి. ఐ బ్యాంక్ పక్కన ఉన్న తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల 2,దేవరకద్ర మండలం చౌదర్ పల్లి గ్రామంలో ఎస్వీ ఐ టీ ఎస్ ఇంజినీరింగ్ కళాశాల భవనం లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను, దేవరకద్ర మండలం అమ్మాపూర్ రోడ్డులో మహాత్మా జ్యోతి బా పూలే బాలుర గురుకుల పాఠశాల,(సి.సి కుంట) ను,మహబూబ్ నగర్ మండలం లోని ధర్మా పూర్ లో ఆల్ మదీనా కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ భవనం లో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ బాలికల జూనియర్ కళాశాలను, మహబూబ్ నగర్ రూరల్ మండలం లోని రామిరెడ్డి గూడెం గ్రామంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను, జిల్లా కలెక్టర్ సందర్శించి మౌలిక సదుపాయాలు పరిశీలించి తెలుసుకున్నారు .గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో జె పి ఎన్. ఈ ఎస్ భవనం, క్రిస్టియన్ పల్లి లో తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల1, తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కలశాల 2, తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల 3 ను సందర్శించి మౌలిక వసతులు తెలుసుకున్నారు. కాగా ఆయా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల మంజూరు సంఖ్య, ఎంత మంది చదువుతున్నారు. గత 5 సంవత్సరాలలో అత్యధికంగా ప్రవేశం పొందిన విద్యార్థుల వివరాలు, అవసరమైన అదనపు బ్లాకులు, విద్యార్థులకు టాయిలెట్లు, బాత్రూంలు, డ్యూయల్ డెస్కులు, తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మంచాలు, తదితర అవసరాలను అడిగి వివరాలు సేకరించారు. ఈ వివరాలన్నీ కూడా ప్రభుత్వం నిర్దేశించిన ప్రోఫార్మాలో మౌలిక వసతుల సదుపాయాలు జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి ప్రభుత్వ కు పంపనున్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరా చారి, ఆయా పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపల్స్ తో పాటు, డి.సి.ఓలు వున్నారు.

# ఎంబీసీ నిరుద్యోగ యువతకు వివిధ నైపుణ్యాలపై ఉచిత శిక్షణ

-జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్



**నాగర్ కర్నూల్ : జూలై 04(ప్రజా జ్యోతి** రాష్ట్ర వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు వివిధ నైపుణ్యాలపై హైదరాబాద్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్,పర్సనాలిటీ డెవలప్‌మెంట్, రెజ్యూమ్ బిల్డింగ్,కమ్యూనికేషన్ ఫౌండేషన్, మాక్ ఇంటర్వ్యూలు,సెల్ఫ్ కాన్ఫిడెన్స్ బిల్డింగ్, మెంటల్ వెల్ బీయింగ్ ట్రైనింగ్‌పై శిక్షణా తరగతులు హైదరాబాద్ లో ఉచిత ఇస్తామని ఆయన వెల్లడించారు. ఈ శిక్షణా తరగతులు నాలుగు రోజులు ఉంటుందని,అలాగే శిక్షణ సమయంలో అభ్యర్థులకు ట్రావెలింగ్,భోజన వసతి సదుపాయము కల్పిస్తామని తెలిపారు. శిక్షణకు డిగ్రీ ఉత్తీర్ణత సాధించి 21 నుంచి 30 ఏండ్ల లోపు ఉండాలని అన్నారు.ఎంబీసీ కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని,ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి ఏడాదికి రూ. 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షలకు మించరాదని తెలిపారు.అభ్యర్థులు జులై 3వ తేదీ నుంచి జులై 12 వరకు ఎంబీసీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుని సంబంధిత పత్రాలను నాగర్ కర్నూల్ జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జులై 14వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా సమర్పించాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎంబీసీ నిరుద్యోగ యువతీ,యువకులు మెరుగైన ఉపాధి,ఉద్యోగ అవకాశాల కోసం హైదరాబాద్ లో ఉచితంగా అందించే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి,సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

## పాఠశాలల వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి

-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ : జూలై 04** ప్రజా జ్యోతి విద్యార్థుల 100ఉత్తీర్ణతకు కృషి చేయాలని, గురుకుల పాఠశాలల్లో శానిటేషన్, వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. శుక్రవారం తెలకపల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలుర,బాలికల సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తనిఖీ చేశారు.గురుకులాల విద్యార్థులకు అందించే వసతులు,ఉపాధ్యాయుల హాజరు, భోజన సౌకర్యం తదితర అంశాలను పరిశీలించి, విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ నేరుగా విద్యార్థులతోనే ఆరా తీశారు. బియ్యాన్ని పరిశీలించి,బియ్యం,ఇతర సరఫరా స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి వండే బియ్యాన్ని ఒకరోజు ముందే శుభ్రం చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని,తాజా కూరగాయలనే వంటకు వినియోగించాలని వంట మనుషులకు కలెక్టర్ సూచించారు. విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యేకంగా ముచ్చటించి మీ ఆశయం ఏమిటని.భవిష్యత్‌లో ఏం కావాలనుకుంటున్నారని,విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సబ్జెక్టులవారీగా ప్రశ్నలను అడిగారు. గురుకులాల పాఠశాలలో ఏవైనా సమస్యలుంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. పాఠశాలలో చదువులు, వసతులు, సమస్యలు తదితర అంశాలను నిశితంగా కలెక్టర్ పరిశీలించి వర్షాకాలంలో విద్యార్థులకు విష జ్వరాలు ప్రబలకుండా సరైన శానిటేషన్ పాటించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో మాట్లాడేలా అవకాశం కల్పించి, కొత్తగా ఏర్పాటు చేసిన టెలిఫోన్ సదుపాయాన్ని కలెక్టర్ పరిశీలించారు.విద్యార్థులకు ఏ.ఏ సమయంలో ఫోన్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అనేక రకాలుగా వసతులు కల్పించిందని,ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని,రాష్ట్ర ప్రభుత్వ, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో రాణించాలని, గత సంవత్సరం 10 తరగతి,ఇంటర్మీడియట్ మొదటి,ద్వితీయ సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను అభినందించి ఈ సంవత్సరం కూడా 100 ఉత్తీర్ణతకు కృషి చేయాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఏఆర్.లక్ష్మి కి సూచించారు. డ్రైనేజీ, టాయిలెట్స్, కిచెన్ షెడ్ తదితర పరిసరాలను పరిశీలించి గురుకులంలో అవసరమైన మూత్రశాలల నిర్మాణాల పనులు చేయించుకోవాలని,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలు, ఉపాధ్యాయులతో కలిసి కలెక్టర్ మొక్కను నాటారు.కలెక్టర్ వెంట ఆయా గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# చెంచు గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాన్ని పారదర్శకంగా చేపట్టాలి





**-జిల్లా కలెక్టర్ బి.సంతోష్**

**నాగర్ కర్నూల్ :04జులై**

**ప్రజా జ్యోతి** చెంచుపెంటల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ భవనంలో చెంచుల ఇండ్ల నిర్మాణాలు,గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాల సదుపాయాలపై ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోహిత్ గోపిడితో కలిసి ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్,వార్డెన్లు,ఎంపీడీవోలు, ఎంపీ ఓలు,అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలోని ఎనిమిది మండలాల పరిధిలో ఉన్న చెంచు గ్రామాల చెంచు ప్రజలకు శాశ్వత గృహాల మంజూరు నిర్మాణానికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని,చెంచు పెంటల్లో ఇదివరకే గుర్తించిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల నిర్మాణాల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.చెంచులు ఎవరు కూడా శాశ్వత గృహాలు లేకుండా ఉండరాదని,రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంగా ఇండ్ల నిర్మాణ ప్రక్రియలను చేపట్టిందని,అదే స్ఫూర్తితో జిల్లాలో అధికారులు పనిచేయాలని ఆదేశించారు.అదేవిధంగా జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు,పారిశుధ్యం తదితర సమస్యలను గుర్తించడానికి ఒక్కొక్క వసతి గృహానికీ ఒక ప్రత్యేక అధికారి నియమించామన్నారు.ఆశ్రమ,గిరిజన వసతి గృహాలను తప్పనిసరిగా ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు.చెంచు దగిరిజన విద్యార్థులకు మెరుగైన వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రిన్సిపల్ లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని,అప్పాపూర్ చెంచు పెంట లోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని,పాఠశాలలో 30 మంది విద్యార్థుల నుండి 110 మంది విద్యార్థుల నమోదుకు కృషి చేశారని,అన్ని ఆశ్రమ గిరిజన వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.నాగర్ కర్నూలు జిల్లాలోని 15 గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 2893 మంది విద్యార్థులు, 9 గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో 1835 మంది విద్యార్థులు, 9 కళాశాల గిరిజన వసతి గృహాల్లో 600 మంది విద్యార్థులు చదువుతున్నారని,విద్యార్థులకు అందరికీ పాఠ్యపుస్తకాలు, నాలుగు జతల ఏకరూప దుస్తులు, నోటు పుస్తకాలు, దుప్పట్లు, టవల్స్ ట్రంకు బాక్సులు, షూలు, తదితర పరికరాలను పంపిణీ చేశారా లేదా అని పాఠశాల వారీగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా జిల్లాలోని గిరిజన చెంచు విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచాలని, అందుకు అనుగుణంగా ప్రిన్సిపల్ లో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్య అభివృద్ధి కోసం కృషి చేస్తుందని,అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ కృషి చేయాలని, ఆకస్మిక తనిఖీలు చేపడతానని,తనిఖీలో విద్యార్థుల నమోదులో వ్యత్యాసాలు ఉంటే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# నవ జీవన రిక్రియేషన్ యూవజన సంఘం నూతన అధ్యక్షులు గా కుర్వ కృష్ణ

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 4:** మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రం లో శుక్రవారం నాడు నవజీవన రిక్రియేషన్ క్లబ్ నూతన కమిటీని గ్రామస్తులు ఎన్నుకున్నారు అధ్యక్షులుగా కుర్వ కృష్ణ. ప్రధాన కార్యదర్శి గా కోమిరే దస్తయ్య. నియమితులయ్యారు అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఇట్టి కమిటీ అవినీతి. అన్యాయాలు ఎదురుకునేందుకు కృషిచేస్తుంది. గ్రామంలో యూవత కూ క్రీడానైపుణయాలు. కళ నైపుణ్యాలు. ట్యాటో రియల్ నిర్వాహనకు. జాతీయ నాయకుల జయంతి. వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం కోసం కమిటీ



సభ్యులు గ్రామస్తుల సహకారం తో పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో. మాజీ సర్పంచ్.రాజేశ్వర్.విశ్రాంత ఉపాధ్యాయులు. సుగురు నర్సింలు. సాయన్న. ఈ. పవన్ కుమార్ ఉప అధ్యక్షులు. నిరటి యాదయ్య.చింతకింది కేశవులు. దానకారి సురేష్. పత్తిగోపాల్. ఎం డి రహీమ్. ఆఫ్సార్. బేడీ గోపాల్.కావటి నర్సింలు. ఎం పవన్ కుమార్. జాయింట్ సెక్రటరీ.. నరేష్.తదితరులు గ్రామస్థులు. యూవకులు. న్యాయవాదులు. ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం క్వింటాళ్ల కొద్ది చేపల మృత్యువాత

**-పట్టుపడ్డ బెల్లం చెరువులో పారబోయడమే కారణం**

**-తమకు జీవనోపాధి**





లేకుండా చేసిన ఎక్సైజ్ అధికారులపై చర్యలు చేపట్టి తమని ఆదుకోవాలంటున్న మత్స్యకారులులి **జడ్చర్ల : జూలై 4 (ప్రజా జ్యోతి)** ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా క్వింటాళ్ల కొద్ది చేపలు మృత్యువాత పడ్డ ఘటన జడ్చర్ల మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. చేపల పై ఆధారపడి బతుకుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉన్న కుంట చెరువులో ఉన్న చేపలు ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల మృత్యువాత పడ్డాయి. దీంతో చెరువు పై ఆధారపడ్డ మత్స్యకార కుటుంబాలు ఆందోళనలో పడ్డాయి. జడ్చర్ల ఎక్సైజ్ అధికారులకు ఇటీవల పలు ప్రాంతాలలో పట్టుబడ్డ అక్రమ నల్ల బెల్లం మరియు మద్యం సీసాలను సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు జడ్చర్ల పట్టణ కేంద్రంలోని గణేష్ నగర్ సమీపంలో ఓ కుంట చెరువులో నీటిలో పారబోశారు. కాగా పట్టుబడ్డ 90 బస్తాలకు పైగా నల్ల బెల్లం తో పాటు మద్యం సీసాలను కూడా చెరువులో పారబోయడంతో బెల్లం పాకం కరిగి చెరువు మొత్తం నురుగులుగా మారింది. దీంతో ఆక్సిజన్ ఆడక చేపలు క్వింటాళ్లకొద్దీ మృత్యువాత పడ్డాయి. కాగా చెరువు పై ఆధారపడ్డ మత్స్యకార కుటుంబాలు ఎక్సైజ్ అధికారులను నిలదీయడంతో బెల్లం పారబోయడంతో చేపలు మృత్యువాత పడలేదని మరేదైనా కారణం ఉండవచ్చని పై అధికారులకు ఈ విషయాన్ని తెలియజేస్తామని ఎక్సైజ్ సీఐ విప్లవ రెడ్డి తెలిపారు. మరోవైపు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎక్సైజ్ అధికారులు చెరువులో బెల్లం తో పాటు మద్యం సీసాలను కూడా పారబోయడంతో కలుషితంగా మారి చేపలు మృత్యువాత పడడానికి కారణమైందని దీంతో లక్ష రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని దీనికి కారణమైన ఎక్సైజ్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత మత్స్య శాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు. ఈ ఘటనపై అధికారులు స్పందించి మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

# విద్యుత్ అంతరాయాల పట్ల అప్రమత్తంగా లేకపోతే చర్యలే

**జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఇ సుదర్శనం**

**మెట్ పల్లి :** ప్రస్తుత వర్షా కాలంలో బ్రేక్ డౌన్, విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సకాలంలో స్పందించి పునరుద్ధరించక పోతే కఠినమైన చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ ఇ సుదర్శనం అన్నారు. మెట్ పల్లి లో నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నిరంతరాయ విద్యుత్ సరఫరా, కొత్త కనెక్షన్లు పౌర సేవా పత్రం అనుసరించి వేగంగా విడుదల చేయడం అంశాలని, తదనుగుణంగా పురాతన విద్యుత్ లైన్లు, సబ్ స్టేషన్ లలో లోపాలు సరిదిద్ది, నెట్వర్క్ ను ఆధునీకరించా లని, శాశ్వత ప్రాతిపదికన విద్యుత్ వ్యవస్థ ను బలోపేతం చేయాలని, నాణ్యమైన విద్యుత్ వినియోగదారులకు అందించడానికి కృషి చేయాలని సూచించారు.కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల ను మార్చే ప్రక్రియలో సిబ్బంది విధిగా ఉండాలని, రైతులను అట్టి పనులకు పురమాయించి ప్రమాదాలు కోరి తెచ్చుకోవద్దని అన్నారు. గత నెలరోజుల్లో మెట్ పల్లి డివిజన్ లో సంభవించిన విద్యుత్ ప్రమాదాలు పునరావృతం కాకూడదని,అందుకు సిబ్బంది అన్ని ముందస్తు రక్షణ చర్యలు